RNI NO.APTEL/2013/49614

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సర్క్యులేట్ కాలదుతూ ఆంధ్రప్రజలందరి మన్ననను పొందుతున్న రాజనీతి దినపత్రికకు జిల్లా వ్యాప్తంగా విలేకరులు కావలెను.
ఇతర వివరాలకు వెంటనే సంప్రదించండి:
కాకర్ల పద్మజ చీఫ్ ఎడిటర్
మొబైల్: 9618501530


శ్రీమతి కాకర్ల పద్మజ ప్రధాన సంపాదకత్వంలో

# రాజనీతి

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 13 | సంచిక : 168 | అన్నమయ్య జిల్లా | చీఫ్ ఎడిటర్ : కాకర్ల పద్మజ | శనివారం 27 జూన్ 2026 | పేజీలు : 04 | వెల : రూ. 2/-

## ఆధార్‌తోనే సర్టిఫికెట్ల వెరిఫికేషన్: మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు



అమరావతి, జూన్ 26 (రాజనీతి ప్రతినిధి): రాష్ట్రంలో పారదర్శకమైన, వేగవంతమైన ఐటీ పరిపాలనే లక్ష్యంగా విద్యా, ఐటీ శాఖ మంత్రి శ్రీ నారా లోకేశ్ శుక్రవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాబోయే భారీ ఉద్యోగాల భర్తీని దృష్టిలో ఉంచుకుని, అభ్యర్థుల ఆధార్ నంబర్ నమోదు చేయగానే విద్య, క్రీడా ధృవీకరణ పత్రాలన్నీ రియల్ టైమ్‌లో తనిఖీ అయ్యేలా 'డిజి వెరిఫై' విధానాన్ని తక్షణమే అందుబాటులోకి తెవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, అన్ని ప్రభుత్వ విభాగాల సమాచారాన్ని ఒకే వేదికపైకి తెచ్చే 'డేటా లేక్' ప్రాజెక్టును జులై నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు. దీని ద్వారా బడి మానేసిన పిల్లలను గుర్తించి మళ్లీ బడిబాట పట్టించే వ్యూహాలు సిద్ధం చేయాలన్నారు. వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలు అందించే 'మనమిత్ర' విధానంపై నెల రోజుల పాటు విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, రేషన్ కార్డుల ప్రక్రియను మరింత సరళతరం చేయాలని దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున, ఆర్టీజీఎస్‌లోని 'అవేర్' విభాగం ద్వారా జలాశయాల నీటి నిల్వలను, భూగర్భజల మట్టాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ముఖ్యంగా రాయలసీమలో తాగు, సాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, ఆర్టీజీఎస్ కార్యదర్శి కాటంనేని భాస్కర్, సీఈవో ప్రఖర్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై కేంద్రం ఉక్కుపాదం

**-రూ. 6 వేల కోట్ల విలువైన మాదకద్రవ్యాల నిర్మూలన క్యాంపెయిన్‌ను ప్రారంభించిన అమిత్ షా**



న్యూఢిల్లీ, జూన్ 26 (రాజనీతి బ్యూరో): దేశంలో మాదకద్రవ్యాల మహమ్మారిని సమూలంగా నిర్మూలించడవే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం సరికొత్త వ్యూహాత్మక పోరాటానికి శ్రీకారం చుట్టింది. కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ అమిత్ షా శుక్రవారం నాడు న్యూఢిల్లీలో జరిగిన నార్కో-కోఆర్డినేషన్ సెంటర్ 10వ అత్యున్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా రూ. 6,000 కోట్ల విలువైన దాదాపు 2,09,500 కిలోల మాదకద్రవ్యాలను ధ్వంసం చేసేందుకు ఉద్దేశించిన 'ఆన్‌లైన్ డ్రగ్స్ డిస్పోజల్ ఫోర్ట్‌నైట్ క్యాంపెయిన్' ను ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఇదే వేదికపై 'విజన్ డాక్యుమెంట్ ఆన్ డ్రగ్ కంట్రోల్ (2026-2029)', 'ఎన్‌సిబి (బీజదీ) వార్షిక నివేదిక-2025'లను విడుదల చేయడంతో పాటు, జమ్మూ మరియు గువహటిలలో నూతన ఎన్‌సీబీ జోనల్ కార్యాలయాలను ఈ-ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ యుద్ధం దేశ అంతర్గత భద్రత, సామాజిక స్థిరత్వం మరియు ఆర్థిక ప్రయోజనాలతో ముడిపడి ఉందన్నారు. రాబోయే మూడేళ్లు మనం వ్యసనాన్ని ఓడిస్తామా లేదా అనేదానికి అత్యంత కీలకమైన మలుపు అని పేర్కొన్నారు. నేడు స్మగ్లర్లు డ్రోన్లు, సముద్ర మార్గాలు, డార్క్‌నెట్, క్రిప్టో కరెన్సీ చెల్లింపుల వంటి అధునాతన సాంకేతిక పద్ధతులతో 'నార్కో-టెర్రరిజం ఎకోసిస్టమ్'ను నడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ముప్పుపై పూర్తి విజయం సాధించడం భారతదేశంలోని అన్ని రాష్ట్రాల ఉమ్మడి జాతీయ లక్ష్యం కావాలని, యువత మరియు మహిళా శక్తిని భాగస్వాములను చేస్తూ దేశ భవిష్యత్తు కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని అమిత్ షా పిలుపునిచ్చారు.

# కేంద్ర క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ!



ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని మంత్రివర్గంలో కీలక మార్పులు జరగబోతున్నట్లు సమాచారం. ఈ వారమే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టబోతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ అంశంపై వివరించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును గురువారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా కలిశారు. మరోవైపు బీజేపీలోనూ సంస్థాగత నిర్మాణంలో మార్పులు జరగనున్నాయి. కేంద్రం మంత్రివర్గంతోపాటు బీజేపీ కేంద్ర పదవుల్లోనూ మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనిపై బీజేపీ జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్ చర్చలు, సంప్రదింపులు జరుపుతున్నారు. తన కొత్త టీంను ఎన్నుకునే పనిలో ఉన్నారు. బీజేపీలో పదవుల నియామకం, మార్పులు వంటివి ఈ నెలాఖరులోపు పూర్తవుతాయి. మంత్రివర్గంలో మార్పులు, చేర్పుల గురించి కొందరు కేంద్ర మంత్రులతో కూడా నితిన్ నబిన్ ఇదివరకే మాట్లాడినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్, బీజేపీ కార్యవర్గాన్ని కూడా ఇటీవల మార్చిన సంగతి తెలిసిందే. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని యూబీ బీజేపీ కార్యవర్గంలో మార్పులు చేశారు. ఇదే సమయంలో కేంద్ర మంత్రివర్గ పునర్వ్యస్థీకరణకు సంబంధించి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొందరు మంత్రులకు ఇటీవల పార్టీ పరమైన బాధ్యతల్ని కూడా అధిష్టానం అప్పగించింది. ఇటీవలే కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ తన పదవికి రాజీనామా చేశారు. అలాగే, ఇటీవలే కొందరు కొత్తగా ఎంపీలుగా రాజ్యసభలోకి అడుగుపెట్టారు. వీరిలో కొందరికి కేంద్ర మంత్రి పదవులు దక్కే అవకాశాలున్నాయి. అయితే, ఈ అంశంపై మోదీ, అమిత్ షా సహా బీజేపీ నాయకత్వం పూర్తి గోప్యత పాటిస్తోంది. మోదీ తన చర్యల్ని చివరి నిమిషం వరకు వెల్లడించరు. అందువల్ల మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై అధికారిక ప్రకటన వరకు ఎదురు చూడాల్సిందే.

# పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అండ

**-కిలో రూ. 200 కంటే తక్కువకు కొనొద్దు - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కఠిన ఆదేశాలు**



అమరావతి, జూన్ 26 (రాజనీతి ప్రతినిధి): రాష్ట్రంలోని వర్జీనియా (ఖీజు) పొగాకు పండించే రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు.. పొగాకు కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగాలు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. మార్కెట్‌లో సరాసరి ధర కిలోకు రూ. 200 కంటే తక్కువకు కొనుగోళు జరిగే పరిస్థితి రానివ్వొద్దని కలెక్టర్లకు తేల్చి చెప్పారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్ జిలానీ, పొగాకు సాగు జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి టెలీ కాన్ఫరెన్స్‌లో మంత్రి పొగాకు కొనుగోళ్లు, ఖరీఫ్ ఎరువుల లభ్యతపై కీలక సమీక్ష నిర్వహించారు. ఇటీవల జరిగిన పొగాకు బోర్డు 168వ సమావేశ నిర్ణయాలను మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు: 2026-27 పంట సంవత్సరానికి దేశీయ, అంతర్జాతీయ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్‌లో ఖీజుం పొగాకు ఉత్పత్తి లక్ష్యాన్ని సుమారు 81 మిలియన్ కిలోలుగా నిర్ణయించారు. మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం, కొనుగోళ్లలో పారదర్శకత పెంచడం, పంట నియంత్రణ వ్యవస్థలో సంస్కరణల కోసం అన్ని భాగస్వామ్య పక్షాలతో కూడిన ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కంపెనీలు నిర్ణయించిన నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా చూడాలని, ప్రైవేట్ వ్యాపారులు సిండికేట్‌గా మారకుండా మార్కెట్‌పై నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రాష్ట్రంలో యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులను తగినంతగా నిల్వ ఉంచామని మంత్రి తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా పంపిణీ జరగాలని, ఎరువులను నిల్వ ఉంచి కృత్రిమ కొరత సృష్టించినా లేదా ఎంఆర్‌పీ (వీక్రా) కంటే ఎక్కువ ధరలకు విక్రయించినా డీలర్లపై కఠిన చర్యలు తప్పవని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు. అన్నదాతల ప్రయోజనాలే కూటమి ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని, అటు పొగాకు రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా, ఇటు ఖరీఫ్ రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందేలా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని మంత్రి పునరుద్ఘాటించారు.

# అసైన్‌మెంట్ భూములు లాక్కుంటున్నారు

**-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

అసైన్‌మెంట్ భూములకు పట్టాలు ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ భూములను లాక్కుంటున్నారని, పారిశ్రామికవాడల ఏర్పాటు పేరుతోని దళిత, గిరిజన పేదల భూములను గుంజుకుంటున్నారని కాంగ్రెస్ పాలకులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. పరిగి పట్టణంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ నియోజకవర్గ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పరిగిలోను పారిశ్రామికవాడల పేరుతోని స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రభుత్వం అక్రమంగా భూములు గుంజుకుంటున్నదన్నారు. లగచర్లలో రేవంత్ రెడ్డి అరాచకాలను ఎప్పటికీ మరిచిపోవద్దని, తమ భూములు ఇవ్వనందుకే లగచర్ల గిరిజనులపై పోలీసు కేసులు పెట్టించి, దాడులు చేయించి జైలులో పెట్టాడని ఆరోపించారు. గుండెపోటు వస్తే ఆయనకు వైద్యం అందించకుండా బేడీలు వేసి మరీ తిప్పించారన్నారు. పరిగి నియోజకవర్గంలో అడ్డగోలుగా అసైన్డ్ భూములు పేదల నుంచి లాక్కుంటామంటే ఒప్పుకునేదే లేదని హెచ్చరించారు. ఆ పేదలకు బీఆర్ఎస్ అండగా నిలబడుతుందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వాటికి పట్టాలు ఇచ్చి పట్టాలకు ఇవ్వాల్సినంత నష్టపరిహారం ఇచ్చి రైతుల అంగీకారంతోని భూములు సేకరించే ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ని నమ్మొద్దు.. నమ్మితే మోసపోతాము.. తెలంగాణ ఆగమయిపోతుందని కేసీఆర్ రెండేళ్ల కిందటే స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. పరిగి లాంటి వ్యవసాయ ఆధారిత నియోజకవర్గంలోని రైతన్నలకు రైతుబంధు ఇస్తామని చెప్పి పెన్షన్లు, పంటల బోనస్, కౌలు రైతులకు, రైతు కూలీలకు ఆర్థిక భరోసా ఇస్తామని చెప్పి ఇప్పుడు ఘోరంగా మోసం చేసిండన్నారు. కేవలం రైతన్నలకే కాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసేందుకు 420 హామీలు ఇచ్చి డిక్లరేషన్లు గ్యారెంటీలతో సబ్బండ వర్గాలను మోసం చేసిర్రు అని కేటీఆర్ విమర్శించారు. పరిగి నియోజకవర్గానికి గ్రావిటీతోని కేసీఆర్ నీళు తీసుకొస్తామంటే రేవంత్ రూ.4,400 కోట్లతోని ప్రత్యేకంగా ఒక స్కీమ్ తయారు చేసి కమీషన్ల కోసం లిఫ్ట్ ఇరిగేషన్ పథకమని ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తా అన్న రేవంత్ రెడ్డి కనీసం వారికి ఇస్తామన్న రూ.2,500లు ఇస్తే లక్షాధికారులు అవుతారన్నారు. ఒక్కొక్క ఆడబిడ్డకి రూ.లక్షన్నర వారి బ్యాంకు ఖాతాలో వేస్తే




శాశ్వతంగా రాజకీయల నుంచి వైదొలుగుతానని సవాలు విసిరారు. పదేపదే కాంగ్రెస్ చేతిలో మోసపోకుండా మనం కలిసి కొట్లాడవలసిన అవసరం ఉన్నదని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. రాబందు పోవాలె, రైతుబంధు కేసీఆర్ రావాల అన్న లక్ష్యంతో కలిసి పనిచేద్దామన్నారు. రాష్ట్రాన్ని ప్రగతిబాట పట్టించాలంటే అందరం సమష్టిగా ముందుకు పోవాల్సిన అవసరం ఉన్నదని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పరిగిలోని ప్రతి గ్రామానికి, తండాకి, ఇంటింటికీ కేసీఆర్ నీళ్ళిచ్చారన్నారు. ఈ సందర్భంగా ఎసఐఆర్‌తోపాటు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలపైన శ్రేణులకు కేటీఆర్ అవగాహన కల్పించారు. పార్టీ కార్యకర్తలపైన అరాచకాలు, అక్రమ కేసులు పెడితే ఆ పోలీస్ అధికారులను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. భవిష్యత్తులో కార్యకర్తలకు దక్కాల్సిన గౌరవం, పదవుల అంశంలో తాను బాధ్యత తీసుకుంటానని కేటీఆర్ హామీ ఇచ్చారు.

# సచివాలయాల్లో మహిళా పోలీసులకు సంబంధించి కీలక నిర్ణయం

అమరావతి (రాజనీతి ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సచివాలయాల్లో మహిళా పోలీసులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. 710మంది మహిళా పోలీసులకు ఐసీపీఎస్, మిషన్ శక్తి పర్యవేక్షణ బాధ్యతల్ని అప్పగించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13వేల912మంది మహిళా పోలీసులు విధుల్లో ఉన్నారు. వీరంతా ఏ శాఖ పరిధిలో పనిచేయాలనే అంశంపై సచివాలయాలశాఖ ఆప్షన్స్ ఎంచుకునే అవకాశం కల్పించింది. వీరిలో 710 మంది మహిళా పోలీసులు మహిళా శిశు సంక్షేమ శాఖను ఎంపిక చేసుకున్నారు. ఈ క్రమంలో ఆ శాఖకు అవసరమైన 710మంది మహిళా పోలీసుల్ని ప్రభుత్వం కేటాయించింది. మహిళా పోలీసులు ప్రస్తుతం సర్ (సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ) విధుల్లో ఉన్నారు.. అది ముగిసన తర్వాత ఐసీపీఎస్, మిషన్ శక్తి పర్యవేక్షణ బాధ్యతల్ని తీసుకుంటారు. ఆంధ్రప్రదేశ్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో మొత్తం 257 ప్రాజెక్టులున్నాయి. ఒక్కో ప్రాజెక్టు పరిధిలో మూడు నుంచి నాలుగు మండలాలు ఉన్నాయి. ప్రస్తుతం మహిళా శిశు సంక్షేమ శాఖకు కేటాయించిన 710 మందిని మండలానికి ఒకరు చొప్పున ప్రభుత్వం నియమించనుంది. మహిళా పోలీసులకు ఏ జిల్లా పరిధిలోని వారికి ఆ జిల్లాలోనే అవకాశం కల్పించనున్నారు. ప్రస్తుతానికి మహిళా పోలీసులు డిప్యుటేషన్‌పై విధులు నిర్వర్తించాలని చెబుతోంది ప్రభుత్వం. ఆ తర్వాత ప్రమోషన్లపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే మహిళా పోలీసులు నిర్వహించాల్సిన విధులపై కూడా కొత్త మార్గదర్శకాలు విడుదల చేశారు. మహిళా పోలీసుల్ని రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, చిన్నారుల రక్షణకు సంబంధించిన విధులకు మాత్రమే పరిమితమన్నారు. మహిళా పోలీసులు మహిళా సాధికారిత, బాలల సంరక్షణ, బాలల హక్కుల పరిరక్షణ, మిషన్ వాత్సల్య, బాల్య వివాహాలు నిరోధం, బాల కార్మికుల గుర్తింపు, వన్‌స్టాప్ సెంటర్లు, పోక్సో కేసులకు సహాయక సేవలు, మానవ అక్రమ రవాణా నిరోధం, చైల్డ్ హెల్ప్‌లైన్ ఇలా పలు కార్యక్రమాల్లో వీరి సేవల్ని ఉపయోగించుకుంటారు. మహిళా పోలీసుల్ని ఐసీడీఎస్ పోషకాహార కార్యక్రమాల అమలు, అంగన్వాడీ సెంటర్ల నిర్వహణ, స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ వంటి పనులకు ఉపయోగించకూడదని కూడా ప్రస్తావించారు. మహిళ-శిశు రక్షణకు సంబంధంలేని పరిపాలనా పనులు కూడా అప్పగించకూడదని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

# అర్హులైన ప్రతి ఓటరును గుర్తించి జాబితాలో చేర్చాలి

## -మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్



ఆసిఫాబాద్ **(రాజనీతి ప్రతినిధి):**: ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ తెలిపారు. జిల్లా కేంద్రంలో గురువారం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు , మున్సిపల్ సిబ్బంది బిఎల్ ఏలతో కలిసి దస్నాపూర్, హడుక్కో కాలనీలలో ఓటరు జాబితాలను ప్రారంభించి,ఇంటింటికీ వెళ్లి పరిశీలించారు. ఈ సంధర్బంగా మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాలను పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడకుండా చూడాలని బీఎల్ఏలకు సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడికి ఆ హక్కు అందేలా రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, సవరణల ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిలువేరు వెంకటేశ్వర్లు, సాలం బిన్ అహ్మద్, బాలకృష్ణ, వార్డు ఆఫీసర్ మానుష , బీఆర్ఎస్ నాయకులు అశోక్, సాయి , బీఎల్ఏ లు లక్ష్మీ, భాగ్యలక్ష్మి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఏపీ విద్యుత్ శాఖలో భారీ ఉద్యోగాల భర్తీ.

అమరావతి (రాజనీతి ప్రతినిధి):: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్ రంగంలో భారీ నియామక ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని వివిధ విద్యుత్ సంస్థల్లో 629 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఒాజుజు) పోస్టుల భర్తీకి అనుమతులు మంజూరు చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ నియామకాలు చేపట్టినట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి తెలిపారు. మంత్రి రవికుమార్ మాట్లాడుతూ, ఈ నియామకాల ద్వారా విద్యుత్ సంస్థల పనితీరు మెరుగుపడి, రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థంగా తీర్చేందుకు దోహదపడుతుందని తెలిపారు. అర్హత కలిగిన ఇంజినీరింగ్ పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన లింగాపూర్ ఉపసర్పంచ్ చతుర్ శావ్

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఆత్రం సుగుణక్క



లింగాపూర్ (రాజనీతి ప్రతినిధి): లింగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ చతుర్ శావ్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. లింగాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క చతుర్ శావ్‌కు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసంతో పార్టీలో చేరినట్లు చతుర్ శావ్ తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని, ఆ కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని సుగుణక్క పేర్కొన్నారు. పార్టీలో చేరిన నాయకులకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# రూ.107 కోట్లతో మరో నాలుగు చెరువుల పునరుద్ధరణ



హైదరాబాద్ (రాజనీతి ప్రతినిధి): వరద నియంత్రణతో పాటు భూగర్భ జలాలు పెంచాలన్న లక్ష్యంతో చెరువుల పునరుద్ధరణను హైడ్రా వేగవంతం చేసింది. ఇందులో భాగంగా గురువారం మరో నాలుగు చెరువుల పనులకు శ్రీకారం చుట్టింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం ఇబ్రహీంబాగ్‌లోని ఇబ్రహీం పెద్ద చెరువు, గండిపేట మండలం పుప్పాలగూడలోని భగీరథమ్మ చెరువు, కూకట్‌పల్లి మండలం మూసాపేటలోని కాముని చెరువు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాప్రాలోని కాప్రా చెరువుల పునరుద్ధరణ పనులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రారంభించారు. ఇబ్రహీం చెరువు, కాముని చెరువుల వద్ద భూమి పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొని చెరువుల అభివృద్ధి చేపడుతున్నందుకు హైడ్రాకు కృతజ్ఞతలు తెలిపారు. చెరువులు అభివృద్ధి చేస్తే మురుగు సమస్య తగ్గడంతో పాటు దోమల బెడద కూడా తగ్గుతుందని అన్నారు. ప్రాంతాలు ఆహ్లాదకరంగా మారుతాయని రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కాముని చెరువు 48 ఎకరాలు, ఇబ్రహీం పెద్ద చెరువు 97 ఎకరాలు, భగీరథమ్మ చెరువు 54 ఎకరాలు, కాప్రా చెరువు 112 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్నారు. ఈ నాలుగు చెరువుల పనులకు మొత్తం రూ.107 కోట్లు ఖర్చు చేస్తున్నారు. చెరువుల్లో పూడిక పూర్తిగా తొలగించి దుర్వాసన తగ్గేలా చూడాలని కాంట్రాక్టర్లకు కమిషనర్ సూచించారు. వరదలు నియంత్రించడంతో పాటు భూగర్భ జలాలు పెరగాలన్న దృష్టితో పనులు చేయాలన్నారు. పర్యావరణానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడాలని ఆకాంక్షించారు. చెరువుల్లోకి నీరు సులభంగా చేరేలా ఇన్‌లెట్లు, బయటకు వెళ్లేలా ఔట్‌లెట్లు అభివృద్ధి చేయాలని చెప్పారు. మొదటి విడతలో అభివృద్ధి చేసిన ఆరు చెరువుల మాదిరిగా రెండో విడతలో చేపట్టిన 14 చెరువులను కూడా నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. చెరువుల చుట్టూ నడక మార్గాలు, ఓపెన్ జిమ్‌లు, పిల్లల ఆట స్థలాలు ఏర్పాటు చేసి ప్రజలు సేదతీరేలా చేయాలన్నారు. పెద్ద చెరువుల్లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బోటింగ్ సదుపాయం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు

# చోర్ పల్లి గ్రామపంచాయతీలో ఇంటింటి ఓటర్ల సర్వే ప్రారంభం



లింగాపూర్ మండలం **(రాజనీతి ప్రతినిధి):**: చోర్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఓటర్ల జాబితా ప్రక్షాళన, కొత్త ఓటర్ల నమోదు మరియు వివరాల సవరణ కోసం ఇంటింటి ఓటర్ల సర్వే కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో దీూాలు, దీూాలు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మార్సకోలా అనసూయ జూగాదిరావు మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు ఓటరుగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మరణించిన వారి పేర్ల తొలగింపు, రెండు చోట్ల ఓటు ఉన్న వారి వివరాల సవరణ, వలస వెళ్లిన వారి వివరాల నమోదు వంటి పనులను పక్కాగా నిర్వహించాలని తెలిపారు. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కును కోల్పోకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మార్సకోలా అనసూయ జూగాదిరావు, గ్రామ కార్యదర్శి వీరబాబు, సోయం విజయలక్ష్మి, దీూాలు, దీూాలు మరియు గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి..

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..**

**-కరీంనగర్లో ఎస్ఐఆర్ ప్రక్రియ పర్యవేక్షణ..**




కరీంనగర్ జిల్లా (రాజనీతి ప్రతినిధి): : ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా,బ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బీఎల్‌వోలు, సూపర్వైజర్లు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ ప్రక్రియ పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కరీంనగర్ నగరంలోని 46వ డివిజన్ ప్రగతినగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పరిశీలించారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఓటర్ల వివరాల సేకరణ చేపడుతున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఏ విధంగా నిర్వహిస్తున్నారు.. ఎన్ని గంటలకు ప్రారంభించారు. కార్యాచరణ ప్రణాళిక ఎలా రూపొందించుకుంటు న్నారు. త్వరగా పూర్తి చేయడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు అని జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రజలకు తగిన అవగాహన కల్పిస్తూ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగితే ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఓటర్లతోనూ మాట్లాడారు. బీఎల్‌వోలు, సూపర్వైజర్లు విధుల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించుకుంటే కార్యక్రమం సాఫీగా, ప్రశాంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అవసరమైతే ఇతర శాఖల సిబ్బందిని కూడా ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తామని కలెక్టర్ తెలిపారు. మహిళా సంక్షేమ, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది సేవలను కూడా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఒక నిర్దిష్ట షెడ్యూల్, ప్రణాళిక ప్రకారం ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేయాలని, అర్హులైన ప్రతి ఓటరుకు సమాచారం చేరేలా చూడాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అర్బన్ తహసిల్దార్ రాజేష్, సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎస్‌గా సంజయ్ జాజు నియామకం



హైదరాబాద్: తెలంగాణ సీఎస్‌గా సంజయ్ జాజును నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రస్తుతం కేంద్ర సర్వీసుల్లో ఉన్న సంజయ్ జాజు తెలంగాణకు తిరిగి వచ్చారు. ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న కె. రామకృష్ణారావు పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. సంజయ్ జాజు ప్రస్తుతం ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. మూడు రోజుల కిందట ఆయన కేంద? సర్వీసుల నుంచి రిలీవ్ అయ్యారు. ఆయన అంతకుముందు సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ ముఖ్యకార్యదర్శిగా, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా, విశాఖపట్టణం కమిషనర్‌గా, పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా, సహాయ పునరావాస శాఖ కమిషనర్‌గా, నీటిపారుదల ఆయకట్టు ప్రాంత అభివృద్ధి శాఖ కమిషనర్‌గా, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీగా పనిచేశారు.

# పోలీస్ వారి రాకతో సద్దుమనిగిన దేవుడుపల్లి



సిర్పూర్ **(రాజనీతి ప్రతినిధి):** జూన్ 26: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ) మండలంలోని దేవుడుపల్లి గ్రామంలో పోడు రైతులను ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోడు సాగు చేస్తున్న భూముల్లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన రైతులను అధికారులు నిలువరించడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఇరువర్గాలతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. పోలీసుల జోక్యంతో పరిస్థితి సద్దుమణిగింది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# 'నిరుపేదల భూములను లాక్కుంటున్నారు'



దామినేడులో రూ. 600 కోట్లు విలువ చేసే 22 ఎకరాల భూమి కేటాయింపుపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం పేదల భూములను కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా రూ. 25 కోట్లకే కట్టబెడుతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీహోల్డ్ పేరుతో ప్రభుత్వ భూముల బదిలీ జరిగిందని భూమన విమర్శించారు. దామినేడులో స్టార్ హోటళ్లు, స్పా, రిసార్ట్‌లకు మార్గం సుగమం చేసేందుకే కూటమి ప్రభుత్వం ఇలా పేదల భూములను కారు చౌకగా కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతుందని ఆరోపించారు. నిరుపేదల భూములను లాక్కుంటున్నారని, బాబు పాలనలో పేదల హక్కులకు రక్షణ లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. చంద్రగిరిలో భూకబ్జాలు పెరిగిపోయాయని, బాధితుల తరఫున న్యాయపోరాటం చేస్తామని భూమన హెచ్చరించారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావుకు అస్వస్థత



హైదరాబాద్, జూన్ 26 (రాజనీతి ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ వి. హనుమంతరావు (78) శుక్రవారం సాయంత్రం అస్వస్థతకు గురయ్యారు. గత కొంతకాలంగా ఆయన మూత్రపిండాల (కిడ్నీ) వ్యాధితో బాధపడుతుండగా, తాజాగా ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబ సభ్యులు ఆయనను తక్షణమే ఖైరతాబాద్‌లోని 'ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రత్యేక వైద్యుల బృందం ఆయనకు అత్యవసర పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తోంది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. వయసు పైబడినప్పటికీ రాజకీయాల్లో ఎల్లప్పుడూ అత్యంత చురుగ్గా ఉంటూ, ప్రభుత్వ సలహాదారుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వీహెచ్ గతంలోనూ ఇదే కిడ్నీ సమస్యతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందారు. ఆయన అస్వస్థతకు గురైన విషయం తెలియడంతో పలువురు రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ అగ్రనేతలు ఆయన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్నారు. వీహెచ్ త్వరగా కోలుకోవాలని పార్టీ శ్రేణులు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# డ్రగ్స్‌పై సైబరాబాద్ పోలీసుల ఉక్కుపాదం


*–ప్రతి స్కూల్, కాలేజీలో యాంటీ డ్రగ్ కమిటీలు తప్పనిసరి!*




హైదరాబాద్, జూన్ 26 (రాజనీతి ప్రతినిధి): విద్యార్థులు, యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల మహమ్మారిని సమూలంగా అరికట్టేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. కమిషనరేట్ పరిధిలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, కోచింగ్ సెంటర్లు, ప్రైవేట్ హాస్టళ్లు మరియు పీజీ (గా+) కేంద్రాల్లో యాంటీ డ్రగ్ కమిటీల (గూణజ) ఏర్పాటును తప్పనిసరి చేస్తూ సైబరాబాద్ పోలీసు కమిషనర్ శ్రీ రమేశ్ శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేశారు. జూన్ 26, 2026 నుంచే ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వచ్చాయని ఆయన స్పష్టం చేశారు. ఈ నూతన విధానం ప్రకారం, ప్రతి సంస్థలో యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు, హాస్టల్ నిర్వాహకులు మరియు తల్లిదండ్రులతో కలిసి కనీసం ఐదుగురు సభ్యులతో ఈ కమిటీని ఏర్పాటు చేయాలి. క్యాంపస్‌లలో ఎన్‌డీపీఎస్ (చీణూూ) చట్టంపై అవగాహన బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, డ్రగ్స్ రవాణా లేదా వినియోగంపై అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించేందుకు ఒక ప్రత్యేక నోడల్ అధికారిని నియమించాలి. విద్యాసంస్థల పరిసరాల్లో డ్రగ్స్ విక్రయాలపై ప్రజలు, విద్యార్థులు డయల్-112 లేదా 8712663333, 8712663236, 040-27853412 నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చని సీపీ తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ ఆదేశాలను నిర్లక్ష్యం చేసినా లేదా ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించినా సదరు విద్యాసంస్థల యాజమాన్యాలపై చట్టపరంగా కఠిన క్రిమినల్ చర్యలు ఉంటాయని సీపీ రమేశ్ తీవ్రంగా హెచ్చరించారు.

# బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు

**–పీలేరులో రూ. 17.25 లక్షల ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి**



కలికిరి/పీలేరు, జూన్ 26 (రాజనీతి ప్రతినిధి): వివిధ ప్రమాదాలు, దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడి కార్పొరేట్ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చిన్నిచాకాని ఖర్చులతో చికిత్స పొందిన పీలేరు నియోజకవర్గ పరిధిలోని పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా భారీ ఆర్థిక భరోసా లభించింది. అన్నమయ్య జిల్లా కలికిరి మండలం నగిరిపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పీలేరు శాసనసభ్యులు శ్రీ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గారు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య రక్షణకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలాది రూపాయలు అప్పులు చేసి వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ముఖ్య సంకల్పమన్నారు. సీఎంఆర్‌ఎఫ్ నిధుల మంజూరు అనేది ఒక నిరంతర ప్రక్రియ అని, నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా తాము నిరంతరం శ్రమిస్తామని భరోసా ఇచ్చారు. అనారోగ్యంతో ఆర్థికంగా కుంగిపోయిన కష్టకాలంలో ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గారు తమకు అండగా నిలిచి ఇంత పెద్ద మొత్తంలో చెక్కులను త్వరితగతిన మంజూరు చేయించడంపై లబ్ధిదారులు భావోద్వేగానికి గురయ్యారు. ఈ సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఊరటనిచ్చిందని పేర్కొంటూ ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ కూటమి ముఖ్య నేతలు, వివిధ మండలాల స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు బాధిత కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రైతులకు కేంద్రం అండ: ఖరీఫ్‌కు సరిపడా ఎరువులు సిద్ధం - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, జూన్ 26 (రాజనీతి ప్రతినిధి): ప్రస్తుత ఖరీఫ్ (2026) సీజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఎరువుల కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకుంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశీయంగా ఎరువుల కొరత రాకుండా కేంద్రం అచంచలమైన నిబద్ధతతో పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. గత రబీ (2025-26) సీజన్‌లో అంచనా వేసిన దానికంటే ఎక్కువ సరఫరా అందించామని, ప్రస్తుత ఖరీఫ్‌లోనూ అదే చొరవతో నిరంతర పర్యవేక్షణ ద్వారా నిల్వలను సమృద్ధిగా ఉంచామని తెలిపారు. గత రబీలో రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (=ఖీజూ) ప్లాంట్‌లో ఎదురైన సాంకేతిక సమస్యలను కేంద్రం పూర్తిగా పరిష్కరించిందని, ప్రస్తుతం ఈ ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేస్తూ తెలంగాణ రైతులకు సకాలంలో ఎరువులను అందిస్తోందని మంత్రి వెల్లడించారు. కేంద్రం నుండి ఎరువుల కేటాయింపులు పక్కాగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో వాటిని జిల్లాల వారీగా సమానంగా పంపిణీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనే ఉందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. సబ్సిడీ ఎరువులను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించకుండా చూడాలని, అక్రమ నిల్వలు మరియు బ్లాక్ మార్కెటింగ్‌ను ఉక్కుపాదంతో అణచివేస్తూ ప్రతి నిజాయితీగల రైతుకూ ఎరువులు అందేలా రాష్ట్ర యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# తొలిసారి భారత్‌కు జపాన్ ప్రధాని




ఢిల్లీ: జపాన్ ప్రధాని సనాయే తకాయిచి వచ్చే నెల(జులై) 1 నుంచి 3 వరకు భారత్ పర్యటనకు రానున్నారు. 16వ భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సదస్సులో ఆమె పాల్గొననున్నారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (వీజూూ) వెల్లడించింది. ఈ శిఖరాగ్ర సమావేశంలో ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సహకారాన్ని సమీక్షించి, మరింత బలోపేతం చేసేందుకు చర్చలు జరగనున్నాయి. అలాగే ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన అభిప్రాయాలను కూడా రెండు దేశాల నాయకులు పంచుకోనున్నారు. జపాన్ ప్రధాని హోదాలో సనాయే తకాయిచి భారత్‌కు రావడం ఇదే తొలిసారి. గత ఏడాది ఆగస్టులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టోక్యోలో జరిగిన 15వ భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఆ పర్యటన అనంతరం ఇప్పుడు తకాయిచి భారత పర్యటన చేపట్టడం, భారత్-జపాన్ మధ్య ఉన్న ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాలన్న ప్రధాన అజెండాగా ఈ భేటీ సాగనుంది. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, సాంకేతికత, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్థిరత్వం వంటి అంశాలు, అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించడంపై నేతలు చర్చించనున్నట్లు సమాచారం.

# ఐపీవో బాటలో మరిన్ని కంపెనీలు




ఢిల్లీ: పబ్లిక్ ఇష్యూల (ఐపీవో) ద్వారా నిధులు సమీకరించేందుకు కంపెనీలు క్యూ కడుతున్నాయి. తాజాగా కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్ రిటైల్ సంస్థ సత్య ఏజెన్సీస్, ట్రాన్స్‌ఫార్మర్ల తయారీ సంస్థ కనోహర్ ఎలక్ట్రికల్స్, టోరెంట్ గ్యాస్ ప్రతిపాదనలకు మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఆమోదముద్ర వేసింది. సత్యా ఏజెన్సీస్, టోరెంట్ గ్యాస్ మార్చి నెలలో, కనోహర్ ఎలక్ట్రికల్స్ జనవరిలో తమ ఐపీవో ముసాయిదా పత్రాలను సమరి?పంచాయి. వాటిని పరిశీలించిన మీదట జూన్ 2-25 మధ్య సెబీ తన 'అబ్జర్వేషన్స్'ని ఇచ్చింది. దీన్ని పబ్లిక్ ఇష్యూకి గ్రీన్ సిగ్నల్‌గా పరిగణిస్తారు. కీలకమైన వ్యాపార వివరాలు ప్రస్తుత దశలో బహిర్గతం కాకుండా, టోరెంట్ గ్యాస్ సంస్థ కాన్ఫిడెన్షియల్ విధానంలో తమ పత్రాలను సమర్పించింది. ముసాయిదా పత్రాల ప్రకారం తమిళనాడుకు చెందిన సత్య ఏజెన్సీస్ రూ. 600 కోట్లు సమీకరించనుంది. ఇందులో భాగంగా రూ. 300 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ప్రమోటర్లు రూ. 300 కోట్ల విలువ చేసే షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) కింద విక్రయించనున్నారు. ప్రమోటర్లయిన జాన్సన్ అసారియా, జె జాన్ సత్య, చార్లెస్ పకియారాజ్ తలో రూ. 100 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించనున్నారు. తాజా షేర్ల జారీ ద్వారా సమీకరించిన నిధులను కంపెనీ నిర్దిష్ట రుణాలను చెల్లించివేసేందుకు, ఇతరత్రా కార్పొరేట్ అవసరాలకు వినియోగించుకోనుంది. కనోహర్ ఎలక్ట్రికల్స్ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ. 300 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేసే యోచనలో ఉంది. అలాగే ప్రమోటర్లు సుమారు 1.45 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ విధానంలో విక్రయించనున్నారు. తాజా షేర్ల జారీ ద్వారా సేకరించిన నిధులను వ్యాపార వృద్ధి, వర్కింగ్ క్యాపిటల్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది. తమ గంగోల్ ప్లాంటు కోసం యంత్రపరికరాల కొనుగోలు, ఆటోమేషన్, సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు మొదలైన వాటిపై వెచ్చించనుంది.

## తిరుచానూరులో ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియ తనిఖీ

**–జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతి, జూన్ 26 (రాజనీతి ప్రతినిధి): తిరుపతి పరిసర ప్రాంతమైన తిరుచానూరులోని శంకర్ నాయుడు కాలనీలో శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ గారు ఆకస్మికంగా పర్యటించారు. అక్కడ ప్రస్తుతం కొనసాగుతున్న స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి, తనిఖీ చేశారు. ఓటర్ల నమోదు, జాబితాలో మార్పులు–చేర్పులు, మరియు మ్యాపింగ్ పనుల తీరుపై అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా కలెక్టర్ గారు శంకర్ నాయుడు కాలనీలోని పోలింగ్ కేంద్రాల పరిధిలో బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తున్న గృహ సర్వే రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ హెచ్చరించారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా సాంకేతిక కారణాల వల్ల ఓటు హక్కు కోల్పోకూడదన్నదే ఈ ప్రత్యేక సవరణ ముఖ్య ఉద్దేశమని ఆయన గుర్తు చేశారు. డూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి పేర్లు, మరియు శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాలను చట్ట నిబంధనల ప్రకారం జాబితా నుండి తొలగించాలని, ఈ ప్రక్రియలో రాజకీయ పక్షపాతానికి తావు లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు స్థానిక రెవెన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మరియు ఎన్నికల విభాగానికి చెందిన పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## పీలేరులో 'SIR' ఓటర్ సర్వే పనుల్లో వేగం పెంచాలి: తహసీల్దార్ శివకుమార్



పీలేరు, జూన్ 26 (రాజనీతి ప్రతినిధి): "ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి లోపాలకు తావు లేకుండా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి" అని పీలేరు మండల తహసీల్దార్ శివకుమార్ అన్నారు. శుక్రవారం నాడు పీలేరు మండలంలోని పలు గ్రామాల్లో బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి ఓటర్ల సర్వే పనులను ఆర్డీఓ మరియు ప్రత్యేక పర్యవేక్షణ అధికారి నారాయణరెడ్డితో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివకుమార్ మాట్లాడుతూ, సర్వే ప్రక్రియలో బీఎల్ఓల పాత్ర అత్యంత కీలకమని గుర్తు చేశారు: ప్రతి బీఎల్ఓ తమ పరిధిలోని ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి, అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా జాబితాలో మిస్ అవ్వకుండా వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలి. కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు మరియు మరణించిన వారి పేర్ల తొలగింపుల ప్రక్రియలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. ప్రజలు ఇచ్చే ఆధారాలను పూర్తి స్థాయిలో ధృవీకరించుకున్న తర్వాతే మార్పులు చేయాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణపై సోషల్ మీడియాలో లేదా బయట వచ్చే ఎలాంటి అపోహలను, వదంతులను ప్రజలు నమ్మవద్దని ఆర్డీఓ సూచించారు. సర్వే విధుల్లో నిర్లక్ష్యం వహించినా లేదా కావాలని తప్పుడు సమాచారం నమోదు చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో బీఎల్ఓల లాగ్ బుక్స్, ఆన్‌లైన్ డేటా ఎంట్రీలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. సర్వే సమయంలో స్థానిక ప్రజలకు ఎదురవుతున్న సందేహాలను అధికారులు అక్కడికక్కడే నివృత్తి చేశారు. నిర్దేశిత గడువు ముగిసేలోగా ఎలాంటి తప్పులు లేని నాణ్యమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయడమే లక్ష్యంగా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పర్యవేక్షణ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, సీనియర్ అసిస్టెంట్లు, విలేజ్ రెవెన్యూ అధికారులు (ఎ=ాం), బీఎల్‌ఓలు మరియు స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

**– నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తన తో జీవించాలని రౌడీ షీటర్లకు స్ట్రాంగ్ కౌన్సిలింగ్ ఇచ్చిన కడప వన్ టౌన్ సి.ఐ ఎం. తిమ్మారెడ్డి**



కడప: జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కడప వన్ టౌన్ సి.ఐ ఎం. తిమ్మారెడ్డి శుక్రవారం సాయంత్రం కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కడప వన్ టౌన్ సి.ఐ ఎం. తిమ్మారెడ్డి వార్నింగ్ ఇవ్వడం జరిగింది.

# డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్ అంధకారమే

**–అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ హెచ్చరిక**




మదనపల్లె, జూన్ 26 (రాజనీతి ప్రతినిధి): "మాదకద్రవ్యాల మహమ్మారి బారిన పడి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. ఒక్కసారి డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కుంటే ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కోల్పోవడంతో పాటు పాస్‌పోర్ట్ కూడా లభించదు" అని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ గారు తీవ్రంగా హెచ్చరించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మదనపల్లెలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణంలో శుక్రవారం నాడు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు, ప్రజలతో కలిసి భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు తీసుకుంటున్న కఠిన చర్యలను వివరించారు: మాదకద్రవ్యాలు సేవించినా లేదా విక్రయించినా ఉపేక్షించేది లేదు. వారిపై అత్యంత కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తాం. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లకు ఇప్పటికే 'డ్రగ్ టెస్టింగ్ కిట్స్' సరఫరా చేశాం. అనుమానితులకు తక్షణమే పరీక్షలు నిర్వహించి, పాజిటివ్ అని తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యాసంస్థల పరిసరాల్లో 'కూల్ లిప్స్' లాంటి మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు. ఉపాధ్యాయులు సైతం అప్రమత్తంగా ఉండి, నిరంతరం విద్యార్థుల బ్యాగులను తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు నిర్భయంగా 1972 టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. అదనపు ఎస్పీ శ్రీ ఎం. వెంకటాద్రి గారు మాట్లాడుతూ.. సమాజం నుంచి మత్తు భూతాన్ని పారద్రోలడానికి ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన పోలీస్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల చేత మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ అవగాహన సదస్సు స్ఫూర్తితో అన్నమయ్య జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ పోలీసులు యాంటీ డ్రగ్ ర్యాలీలను నిర్వహించి, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# జూన్ 30న 'ఛలో విజయవాడ

**–సీఎం రాయభార కార్యక్రమాన్ని జయప్రదం చేయండి!**



పీలేరు, జూన్ 26 (రాజనీతి ప్రతినిధి): రాష్ట్రంలోని రైతులను, కౌలు రైతులను అప్పుల ఊబి నుంచి గట్టెక్కించేందుకు తెలంగాణ తరహాలోనే రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న విజయవాడలో చేపట్టే 'సీఎం రాయభార (ఛలో విజయవాడ)' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం పిలుపునిచ్చింది. ఈ మేరకు పీలేరులో రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర నేత డాక్టర్ టి. జనార్దన్, అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్, పీలేరు కార్యదర్శి పరదేశి రెడ్డిలతో కలిసి గోడపత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నేత డాక్టర్ టి. జనార్దన్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రాయలసీమను 'ఉద్యాన హబ్' (ఎశీతీఅఎబఱశ్రీబతీవ ఎబఎ) చేస్తామన్న ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. నేడు క్షేత్రస్థాయిలో మామిడి, బొప్పాయి, అరటి, ఉల్లి, నిమ్మ పండించే రైతులు గిట్టుబాటు ధర లేక ప్రతి ఏటా రోడ్డెక్కే పరిస్థితి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పల్ప్ ఫ్యాక్టరీల యజమాన్యాలు చేస్తున్న అక్రమాలను కట్టడి చేయడంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, సిండికేట్‌గా మారి రైతులను నిలువునా ముంచే వారిపై చర్యలు తీసుకోవాలని నేతలు డిమాండ్ చేశారు. రైతాంగ మనుగడ కోసమే జూన్ 30న విజయవాడలో ఈ రాయభార ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్లు నేతలు స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు స్వచ్ఛందంగా, పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ పోరాటాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం. సాంబ, రాష్ట్ర సమితి సభ్యురాలు పి. కవిత, స్థానిక రైతు నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాణా వడ్డిపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం


**–ముగ్గురు మృతి**

**– ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి**



పీలేరు, జూన్ 26 (రాజనీతి ప్రతినిధి): పీలేరు మండలం రాణా వడ్డిపల్లి సమీపంలో గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద వార్త తెలుసుకున్న పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం ఆయన పీలేరు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు. పోలీసులు మరియు స్థానికుల కథనం ప్రకారం.. పీలేరు మండలం రేగల్లు గ్రామానికి చెందిన ఎనిమిది మంది వ్యక్తులు మొహరమ్ పండుగ వేడుకలను చూసేందుకు కలికిరి మండలం దూరేకులవారి పల్లికి వెళ్లారు. వేడుకలు ముగించుకుని రాత్రి ఆటోలో తిరిగి రేగల్లుకు వస్తుండగా, రాణా వడ్డిపల్లి సమీపంలో ఎదురుగా వచ్చిన ఒక వేగవంతమైన కారు వీరి ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ భీకర ప్రమాదంలో ఆటో నుజ్జునుజ్జు అవ్వగా.. ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద బాధితుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఐదుగురు క్షతగాత్రులకు అత్యంత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. బాధితులకు మెరుగైన చికిత్స కోసం అవసరమైతే తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. "పండుగ వేడుకలకు వెళ్లి వస్తూ ఇలా ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కూటమికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# నకిలీ మందుల చెక్.. క్యూఆర్ కోడ్ తప్పనిసరి



దేశంలో నకిలీ మందుల అరికట్టేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వ్యాక్సిన్లు, క్యాన్సర్ మందులు, యాంటీమైక్రోబియల్స్, నార్కోటిక్ ఔషధాల ప్యాకేజింగ్పై క్యూఆర్ కోడ్ లేదా బార్ కోడ్ తప్పనిసరి చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిద్వారా మందుల తయారీ వివరాలను సులభంగా ట్రాక్ చేయవచ్చు. వ్యాక్సిన్లు, క్యాన్సర్ మందులకు 2027 జూలై 1 నుంచి, యాంటీమైక్రోబియల్స్ కు 2028 జూలై 1 నుంచి నిబంధనలు అమల్లోకి వస్తాయి.

Printed, Published & Owned by Smt.kakarla padmaja, Published at Do.No.3-267/5, Ragavendra Colony, Greemspeta, Chittoor Dist, Ap. and Printed at Prajasakthi Press, Renigunta road, Tirupati, Chittoor, A.P. Editor : N.Nagaraju, RNI No. APTEL/2013/49614